# నిర్గమ కాండము 16వ అధ్యాయము

## ఆహారముకొరకు సణుగుడు

తరువాత ఇశ్రాయేలీయుల సమాజమంతయును ఏలీమునుండి ప్రయాణమైపోయి, వారు ఐగుప్తుదేశములోనుండి బయలుదేన
రెండవనెల పదునైదవ దినమున ఏలీమునకు సీనాయికిని మధ్యనున్న సీను అరణ్యమునకు వచ్చిరి. 2 ఆ అరణ్యములో ఇశ్రాయేలీయుల
సమాజమంతయు మోషే అహరోనులమీద సణిగెను. 3 ఇశ్రాయేలీయులు– మేము మాంసము వండుకొను కుండలయొద్ద కూర్చుండి
తృప్తిగా ఆహారము తినునప్పుడు యెహోవా చేతివలన ఏల చావలేకపోతిమి; ఈ సర్వసమాజమును ఆకలిచేత చంపుటకు ఈ అరణ్యము
లోనికి మమ్మును అక్కడనుండి తోడుకొని వచ్చితిరని వారితోననగా 4 యెహోవా మోషేను చూచి – ఇదిగో నేను ఆకాశము నుండి మీ
కొరకు ఆహారమును కురిపించెదను; వారు నా ధర్మశాస్త్రము ననుసరించి నడుతురో లేదో అని నేను వారిని పరీక్షించునట్లు ఈ ప్రజలు
వెళ్లి ఏనాటి బత్తెము ఆనాడే కూర్చుకొనవలెను. 5 మరియు ఆరవ దినమునవారు తెచ్చుకొనినదానిని సిద్ధపరచుకొనవలెను. వారు
దినదినమున కూర్చుకొనుదానికంటె అది రెండంతలై యుండవలెననెను. 6 అప్పుడు మోషే అహరోనులు ఇశ్రాయేలీయులందరితో –
యెహోవా ఐగుప్తుదేశములో నుండి మిమ్మును బయటికి రప్పించెనని సాయంకాలమందు మీకు తెలియబడును. 7 యెహోవా మీద
మీరు సణిగిన సణుగులను ఆయన వినుచున్నాడు; ఉదయమున మీరు యెహోవా మహిమను చూచెదరు, మేము ఏ పాటివారము?
మా మీద సణుగనేల అనిరి. 8 మరియు మోషే – మీరు తినుటకై సాయంకాలమున మాంసమును ఉదయమున చాలినంత ఆహార
మును యెహోవా మీకియ్యగాను, మీరు ఆయన మీద సణుగు మీసణుగులను యెహోవాయే వినుచుండగాను,మేము ఏపాటివారము?
మీసణుగుట యెహోవా మీదనేగాని మా మీద కాదనెను. 9 అంతట మోషే అహరోనుతో – యెహోవా సన్నిధికి సమీపించుడి;
ఆయన మీ సణుగులను వినెనని నీవు ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో చెప్పుమనెను. 10 అట్లు అహరోను ఇశ్రాయేలీయుల సర్వ
సమాజముతో మాటలాడుచుండగా వారు అరణ్యమువైపు చూచిరి, అప్పుడు యెహోవా మహిమ ఆ మేఘములో వారికి కనబడెను.
11 అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను – నేను ఇశ్రాయేలీయుల సణుగులను వింటిని 12 నీవు– సాయంకాలమున మీరు
మాంసము తిందురు, ఉదయమున ఆహారముచేత తృప్తిపొందుదురు, అప్పుడు మీ దేవుడైన యెహోవాను నేనే అని మీరు తెలిసికొందుర
ని వారితో చెప్పుమనెను.

**Exodus 16;** ***The Israelites come to the wilderness of Sin. They murmur for food, God promises bread from heaven.*** 16:1 And they took their journey from Elim, and all the congregation of the children of
Israel came unto the wilderness of Sin, which *is* between Elim and Sinai, on the fifteenth day of the second month after their
departing out of the land of Egypt. 16:2 And the whole congregation of the children of Israel murmured against Moses and Aaron
in the wilderness: 16:3 And the children of Israel said unto them, Would to God we had died by the hand of the LORD in the land
of Egypt, when we sat by the flesh pots, *and* when we did eat bread to the full; for ye have brought us forth into this wilderness,
to kill this whole assembly with hunger. 16:4 Then said the LORD unto Moses, Behold, I will rain bread from heaven for you;
and the people shall go out and gather a certain rate every day, that I may prove them, whether they will walk in my law, or no.
16:5 And it shall come to pass, that on the sixth day they shall prepare *that* which they bring in; and it shall be twice as much as
they gather daily. 16:6 And Moses and Aaron said unto all the children of Israel, At even, then ye shall know that the LORD hath
brought you out from the land of Egypt: 16:7 And in the morning, then ye shall see the glory of the LORD; for that he heareth
your murmurings against the LORD: and what *are* we, that ye murmur against us? 16:8 And Moses said, *This shall be,* when the
LORD shall give you in the evening flesh to eat, and in the morning bread to the full; for that the LORD heareth your
murmurings which ye murmur against him: and what *are* we? your murmurings *are* not against us, but against the LORD. 16:9
And Moses spake unto Aaron, Say unto all the congregation of the children of Israel, Come near before the LORD: for he hath
heard your murmurings. 16:10 And it came to pass, as Aaron spake unto the whole congregation of the children of Israel, that
they looked toward the wilderness, and, behold, the glory of the LORD appeared in the cloud. 16:11 And the LORD spake unto
Moses, saying, 16:12 I have heard the murmurings of the children of Israel: speak unto them, saying, At even ye shall eat flesh,
and in the morning ye shall be filled with bread; and ye shall know that I *am* the LORD your God.

## పైనుండి కురిసిన పూరేళ్లు మన్నా

3 కాగా సాయంకాలమున పూరేడులు వచ్చి పారి పాళెమును కప్పెను, ఉదయమున మంచువారి పాళెముచుట్టు పడియుండెను.
14 పడిన ఆ మంచు ఇగిరిపోయిన తరువాత నూగుమంచువలె సన్నని కణములు అరణ్యపు భూమిమీద కనబడెను. 15 ఇశ్రాయేలీ
యులు దాని చూచినప్పుడు అది ఏమైనది తెలియక – ఇదేమి అని ఒకరితో ఒకరు చెప్పుకొనిరి. 16 మోషే – ఇది తినుటకు యెహోవా
మీకిచ్చిన ఆహారము. యెహోవా ఆజ్ఞాపించిన దేమనగా – ప్రతివాడును తనవారి భోజనమునకు, ప్రతివాడు తన కుటుంబములోని

తలకు ఒక్కొక్క ఓమెరుచొప్పున దాని కూర్చుకొనవలెను, ఒక్కొక్కడు తన గుడారములో నున్నవారికొరకు కూర్చు కొనవలెననెను.
17 ఇశ్రాయేలీయులు అట్లు చేయగా కొందరు హెచ్చుగాను కొందరు తక్కువగాను కూర్చుకొనిరి. 18 వారు ఓమెరుతో కొలిచినప్పుడు
హెచ్చుగా కూర్చుకొనినవానికి ఎక్కువగా మిగుల లేదు తక్కువగా కూర్చుకొనిన వారికి తక్కువ కాలేదు. వారు తమ తమ యింటివారి
భోజనముకు సరిగా కూర్చుకొని యుండిరి.19 మరియు మోషే – దీనిలో ఏమియు ఉదయమువరకు ఎవ రును మిగుల్చుకొనకూడదని
వారితో చెప్పెను. 20 అయితే వారు మోషేమాట వినక కొందరు ఉదయము వరకు దానిలో కొంచెము మిగుల్చుకొనగా అది పురుగుపట్టి
కంపుకొట్టెను. మోషే వారిమీద కోపపడగా 21 వారు అనుదినము ఉదయమున ఒక్కొక్కడు తన యింటివారి భోజనముకు తగినట్లుగా
కూర్చుకొనిరి. ఎండవేడిమికి అది కరిగెను. 22 ఆరవ దినమున వారు ఒక్కొక్కనికి రెండేసి ఓమెరుల చొప్పున రెండంతలు ఆహారము
కూర్చుకొనినప్పుడు సమాజము యొక్క అధికారులందరు వచ్చి అది మోషేకు తెలిపిరి. 23 అందున అతడు – యెహోవా చెప్పినమాట
యిది; రేపు విశ్రాంతిదినము, మీరు కాల్చుకొనవలసినది కాల్చుకొనుడి, ఉదయము వరకు మిగిలినదంతయు మీకొరకు ఉంచుకొనుడని
వారితో చెప్పెను. 24 మోషే ఆజ్ఞాపించి నట్లు వారు ఉదయము వరకు దానిని ఉంచుకొనిరి. అది కంపుకొట్టలేదు, దానికి పురుగు పట్ట
లేదు. 25 మోషే – నేడు దాని తినుడి, నేటి దినము యెహోవాకు విశ్రాంతిదినము, నేడు అది బయట దొరకదు. 26 ఆరు దినములు
దాని కూర్చుకొనవలెను, విశ్రాంతి దినమున అనగా ఏడవ దినమున అది దొరకదనెను. 27 అట్లు జరిగెను; ప్రజలలో కొందరు
ఏడవ దినమున దాని కూర్చుకొన వెళ్లగా వారికేమియు దొరకక పోయెను. 28 అందుకు యెహోవా మోషేతో ఇట్లనెను – మీరు ఎన్నాళ్ల
వరకు నా ఆజ్ఞలను నా ధర్మశాస్త్రమును అనుసరించి నడువనొల్లరు? 29 చూడుడి నిశ్చయముగా యెహోవా ఈ విశ్రాంతి దినమును
ఆచరించుటకు సెలవిచ్చెను గనుక ఆరవ దినమున రెండు దినముల ఆహారము మీకనుగ్రహించుచున్నాడు. ప్రతివాడును తన తన
చోట నిలిచియుండవలెను. ఏడవదినమున ఎవడును తన చోటనుండి బయలువెళ్లకూడదనెను. 30 కాబట్టి యేడవ దినమున ప్రజలు
విశ్రమించిరి. 31 ఇశ్రాయేలీయులు దానికి మన్నా అను పేరు పెట్టిరి. అది తెల్లని కొతిమెరగింజవలె నుండెను. దాని రుచి తేనెతో
కలిపిన అపూపముల వలెనుండెను.

***God sends quails and manna.*** 16:13 And it came to pass, that at even the quails came up, and covered the camp: and in the morning the dew lay round about the host. 16:14 And when the dew that lay was gone up, behold, upon the face of the wilderness *there lay* a small round thing, *as* small as the hoar frost on the ground. 16:15 And when the children of Israel saw *it,* they said one to another, It *is* manna: for they wist not what it *was.* And Moses said unto them, This *is* the bread which the LORD hath given you to eat. 16:16 This *is* the thing which the LORD hath commanded, Gather of it every man *according to* his eating, an omer for every man, according to the number of your persons; take ye every man for *them* which *are* in his tents. 16:17 And the children of Israel did so, and gathered, some more, some less. 16:18 And when they did mete *it* with an omer, he that gathered much had nothing over, and he that gathered little had no lack; they gathered every man according to his eating. 16:19 And Moses said, Let no man leave of it till the morning. 16:20 Notwithstanding they hearkened not unto Moses; but some of them left of it until the morning, and it bred worms, and stank: and Moses was wroth with them. 16:21 And they gathered it every morning, every man according to his eating: and when the sun waxed hot, it melted. 16:22 And it came to pass, *that* on the sixth day they gathered twice as much bread, two omers for one *man:* and all the rulers of the congregation came and told Moses. 16:23 And he said unto them, This *is that* which the LORD hath said, To morrow *is* the rest of the holy sabbath unto the LORD: bake *that* which ye will bake *to day,* and seethe that ye will seethe; and that which remaineth over lay up for you to be kept until the morning. 16:24 And they laid it up till the morning, as Moses bade: and it did not stink, neither was there any worm therein. 16:25 And Moses said, Eat that to day; for to day *is* a sabbath unto the LORD: to day ye shall not find it in the field. 16:26 Six days ye shall gather it; but on the seventh day, *which is* the sabbath, in it there shall be none. 16:27 And it came to pass, *that* there went out *some* of the people on the seventh day for to gather, and they found none. 16:28 And the LORD said unto Moses, How long refuse ye to keep my commandments and my laws? 16:29 See, for that the LORD hath given you the sabbath, therefore he giveth you on the sixth day the bread of two days; abide ye every man in his place, let no man go out of his place on the seventh day. 16:30 So the people rested on the seventh day. 16:31 And the house of Israel called the name thereof Manna: and it *was* like coriander seed, white; and the taste of it *was* like wafers *made* with honey.

## గిన్నెడు మన్నాను భద్రపరచిన అహరోను

32 మరియు మోషే ఇట్లనెను– యెహోవా ఆజ్ఞాపించినదేమనగా – నేను ఐగుప్తుదేశము నుండి మిమ్మును బయటికి రప్పించినప్పుడు
అరణ్యములో తినుటకు నేను మీకిచ్చిన ఆహారమును మీ వంశస్థులు చూచునట్లు, వారు తమ యొద్ద ఉంచుకొనుటకు దానితో ఒక
ఓమెరు పట్టు పాత్రను నింపుడనెను. 33 కాబట్టి మోషే అహరోనుతో నీవు ఒక గిన్నెను తీసికొని, దానిలో ఒక ఓమెరు మన్నాను పోసి,
మీ వంశస్థులు తమ యొద్ద ఉంచుకొనుటకు యెహోవా సన్నిధిలో దాని ఉంచుమనెను. 34 యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు
ఉంచబడుటకు సాక్ష్యపు మందసము ఎదుట అహరోను దాని పెట్టెను.35 ఇశ్రాయేలీయులు నివసింపవలసిన దేశమునకు తాము వచ్చు
నలుబది యేండ్లు మన్నానే తినుచుండిరి, వారు కనానుదేశపు పొలిమేరలు చేరువరకు మన్నాను తినిరి. 36 ఓమెరు అనగా ఏపాలో
దశమ భాగము.

***An omer of manna to be preserved.*** 16:32 And Moses said, This *is* the thing which the LORD commandeth, Fill an omer of it to be kept for your generations; that they may see the bread wherewith I have fed you in the wilderness, when I brought you forth from the land of Egypt. 16:33 And Moses said unto Aaron, Take a pot, and put an omer full of manna therein, and lay it up before the LORD, to be kept for your generations. 16:34 As the LORD commanded Moses, so Aaron laid it up before the Testimony, to be kept. 16:35 And the children of Israel did eat manna forty years, until they came to a land inhabited; they did eat manna, until they came unto the borders of the land of Canaan. 16:36 Now an omer *is* the tenth *part* of an ephah.